RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## వరద పరిస్థితులపై మాజీ సీఎం జగన్ సమీక్ష

**పార్టీ పరంగా కోటి విరాళం ప్రకటన**

అమరావతి,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిపై మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నాయకులతో సమీక్షించారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వైసీపీ అధినేత జగన్ వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు జగన్‌కు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్... వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు.


## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194


కర్నూలు సంపుటి : 04 సంచిక :116 బుధవారం 04-09-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# ఎవరి శక్తి మేర వాళ్లు బాధితులకు సాయం చేయండి..




**ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు**

విజయవాడ, సెప్టెంబర్ 3 వరద ముంపు బాధితుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వాళ్ల బాధలను అర్థం చేసుకున్నానని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నామని తెలిపారు. చివరి బాధితుడికి కూడా సాయం అందేలా చూస్తున్నామని స్పష్టం చేశారు.వరద బాధితులకు అందుతున్న సహాయక చర్యలను క్షేత్ర స్థాయిలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం సాధ్యమైనన్నీ ఎక్కువ హెలికాప్టర్లు, డ్రోన్లు తెప్పిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 32 మంది ఐఏఎస్ అధికారులు ఫీల్డ్‌లో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే 179 సచివాలయాలకు ఒక్కో అధికారిని నియమించామని పేర్కొన్నారు. బాధితుల దగ్గరికే ఆహార పదార్థాలు వస్తాయని చెప్పారు. సహాయక చర్యలు అందించడంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. క్రమశిక్షణతో బాధితులకు నిత్యవసరాలు అందించాలని అన్నారు. ఇళ్లలోకి విషపురుగులు వస్తున్నాయని.. తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాయం అందించడంలో అధికారులు అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. జక్కంపూడిలో ఓ అధికారిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరైనా పనిచేయకపోతే ఇలాగే వ్యవహరిస్తామని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులను కూడా వదిలేది లేదని అన్నారు.బాధితులను అధికారులు తమ కుటుంబ సభ్యులుగా భావించాలని చంద్రబాబు సూచించారు. బాధ్యతగా వ్యవహరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సేవలు అందించడానికే అధికారులైనా, పాలకులైనా ఉన్నారని కానీ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఆర్థిక సాయ మైనా, నిత్యవసరాలైనా అందించాలని కోరారు. ఎవరి శక్తి మేర వారు సాయం అందించాల న్నారు. బాధితులకు ఎలా సాయం చేస్తారో మీరే ఆలోచించాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక్క కుటుం బాన్ని ఆదుకోవాలని అన్నారు. ప్రజ లు మానవత్వాన్ని ప్రదర్శించాల్సిన సమయమిది అని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా సాయం అందుతుందని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం బాలకృష్ణ రూ.కోటి విరాళం

రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. ముఖ్యంగా ఏపీలోని విజయవాడ, తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రంగంలోకి దిగిన అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ప్రకటిస్తున్నారు.తాజాగా ఎమ్మెల్యే, నటసింహ నందమూరి బాలకృష్ణ సైతం భారీ విరాళం ప్రకటించారు. వరద



బాధితుల సహాయార్థం తన వంతు సాయంగా ఒక్కో రాష్ట్రానికి రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి విరాళంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు.'50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది. 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది.. వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది. ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీ కోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు, అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాల్లో అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మీ నందమరి బాలకృష్ణ' అని పేర్కొన్నారు.

## ఆ మాత్రం జ్ఞానం లేకపోతే ఎలా.. వైఎస్ జగన్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్

విజయవాడ, సెప్టెంబర్ 3 వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఇతర నేతలపై కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు బాధ్యతగా ఉండాల్సిందిపోయి.. ఫేక్ ప్రచారం చేస్తూ వైసీపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. విపత్తు సమయాల్లో ఇలా వ్యవహరించడం కరెక్ట్ కాదని అన్నారు.సీఎం చంద్రబాబు ఇంటికి, బుడమేరు వాగుకు సంబంధం ఏంటని జగన్‌ను రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. ఆ మాత్రం జ్ఞానం లేకపోతే ఎలాగని విమర్శించారు. విపత్తుల సమయంలో ఎలా పనిచేయాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవుపలికారు. జగన్ ఇప్పటికైనా



మారకపోతే ఆయన్ను ప్రజా జీవితం నుంచి కూడా బయటకు పంపుతారని పేర్కొన్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 25 బృందాలు, 5 హెలికాప్టర్లు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా నిత్యవసరాలు పంపిస్తున్నామని చెప్పారు.

# వరదబాధితులకు ఆహారం, నీరు

**నిరంతరంగా శ్రమిస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు**

**సహాయక చర్యలపై చంద్రబాబు పర్యవేక్షణ**



విజయవాడ,సెప్టెంబర్3 : విజయవాడను పెద్ద ఎత్తున వరద ముంచెత్తడంతో.. ఏకంగా సీఎం చంద్రబాబు సహా మంత్రులు, అధికారులు అంతా విజయవాడలోనే తిష్ట వేసి మరీ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులకు ఎప్పటికప్పుడు ధైర్యం చెబుతున్నారు. బాధితులకు మూడు పూటలా భోజనంతో పాటు వాటర్ సదుపాయం కల్పిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి మరీ సహాయక చర్యలు బాధితులకు అందేలా చూస్తున్నారు. విపత్తు సమయంలో సరిగా పని చేయకుంటే ఎవ్వరినీ వదలబోనని సీఎం చంద్రబాబు తెలిపారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విజయవాడ వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం సహాయక చర్యల్లో ఆరు హెలికాప్టర్ల ద్వారా ఆహారం, తాగు నీటిని సరఫరా చేశారు. బోట్లు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహార సరఫరా చేస్తున్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి మేరకు జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి ప్రత్యేక హెలికాప్టర్‌లో 2,500 ఆహార పొట్లాలను చేరవేస్తున్నారు. విజయవాడ పరిధిలో వరద ముంపునకు గురైన 32 వార్డుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంత్రి లోకేష్ పిలుపు మేరకు సహాయ చర్యల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు పార్టీ శ్రేణులు చేరుకున్నాయి. విజయవాడ డివిజన్ పరిధిలో 70 పునరావాస కేంద్రాల్లో 14,452 మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద వేగంగా వరద తగ్గుముఖం పడుతోంది. ప్రస్తుత వరద ప్రవాహం 8,71,776 క్యూసెక్కులకు చేరుకుంది. మరోవైపు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితులు, బాధితులకు అందుతున్న ఆహారం గురించి ఆరా తీశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. తాగునీరు, ఆహారం ప్రతి ఒక్కరికి చేరాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యల్లో కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. ఇప్పటికే మచిలీపట్నం నుంచి విజయవాడకు టీడీపీ కార్యకర్తలు చేరుకున్నారు. బాధితులకు అండగా నిలవాలని, భరోసా కల్పించాలని కార్యకర్తలందరికీ కొల్లు రవీంద్ర సూచించారు.

# సాధారణ పరిస్థితులు వచ్చే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది

**హోంమంత్రి వంగలపూడి అనిత**

**ఆకలి, దప్పు?లు లేకుండా అందరినీ ఆదుకుంటాం**

**చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం నివారించగలిగాం**

**భవానీపురం వరద ప్రాంతంలో ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ హోంమంత్రి ఆహారం పంపిణీ**




అమరావతి, ఆగస్ట్, 03 వర్షాభావ స్థితిగతుల నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆకలిదప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నుంచే భవనీపురం లలితానగర్ ప్రాంతంలో ముంపు ప్రాంతంలోని ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. మోకాళ్లలోతు పైన ఇంకా నీరు నిలిచి ఉండడంతో ట్రాక్టర్ పైన ప్రయాణం చేస్తే ఆ కాలనీ వాసులకు ఆహారం పంచారు. చిన్నారులు, మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలి గామన్నారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఆమెతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

# ఆయన ఎందుకు స్పందించలేదు?.. వైఎస్ జగన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ షర్మిల

విజయవాడ, సెప్టెంబర్ 3 ముంబై నటి కాదంబరీ జత్వానీ వివాదంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. ఒక మహిళను అడ్డుకునేందుకు ఇంత నీచంగా మారాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారని అన్నారు. తిరగబడిన ఆమె కేసు పెట్టేందుకు వెళ్తే అక్రమంగా నిర్బంధించి తొక్కి పడేశారని విమర్శించారు.ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుకొచ్చి అరెస్టు చేయడం దుర్మార్గమని షర్మిల విమర్శించారు. వైఎస్ జగన్‌కు తెలియకుండానే అప్పటి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇలా వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్.. జత్వానీకి జరిగిన అన్యాయంపై ఎందుకు స్పందించలేదని జగన్‌పై



మండిపడ్డారు.సజ్జన్ జిందాల్, జగన్ మధ్య సాన్నిహిత్యాన్ని గొప్పగా చెబుతున్నారని షర్మిల గుర్తు చేశారు. జిందాల్‌కు ఎందుకు ఇన్ని కోట్ల రూపాయల ఆస్తి కట్టబెట్టారో సమాధానం చెప్పాలని జగన్‌ను డిమాండ్ చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కడప స్టీల్ ప్లాంట్‌పై ఏ మాత్రం స్పందన లేకుండా వ్యవహరిస్తోందని షర్మిల విమర్శించారు.మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇద్దరూ కూడా బీజేపీకి ఊడిగం చేస్తున్నారని షర్మిల విమర్శించారు. ఇంత బానిసలుగా ఎందుకు తయారయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## వరదబాధితులను ముంపు నుంచి తరలించాం

**8.5లక్షల మందికి టిఫిన్ ప్యాకెట్లు, అన్నం ప్యాకెట్లు పంపిణీ**

**పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేలమంది అవసరం**

**మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి,సెప్టెంబర్3 : వరద ముంపు ప్రాంతాల్లో ఎంతో కష్టపడి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. వరద సహాయక చర్యలపై ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం 8.5లక్షల టిఫిన్ ప్యాకెట్లు, 8.5లక్షల అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశాం. 5 లక్షల వాటర్ బాటిల్స్ బాధితులకు అందించాం. వరద నీరు తగ్గిన తర్వాత రోడ్లపై మురుగు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి పెట్టాం. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సాధారణ స్థితికి తీసుకురావడానికి 10వేల మంది కార్మికులు అవసరమవుతారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల కమిషనర్లకు వరద ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం. ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేకాధికారి ఉంటారు. వరద నీరు తగ్గగానే అగ్నిమాపకశాఖతో కలిసి ట్యాంకర్ల ద్వారా రోడ్లను శుభ్రం చేస్తాం. బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతాం, వైద్యారోగ్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడను మూడు మార్గాల్లో వరద నీరు చుట్టుముట్టిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరు నుంచి ఒకేసారి వరద రావడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు. జనజీవనం సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రభుత్వం విశ్రమించదన్నారు. ఎక్కడా విద్యుత్ కొరత లేదని, వరద ఉన్న చోట్ల విద్యుత్ పునరుద్ధరిస్తే ప్రాణాపాయమనే.. ముందుజాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు. విజయవాడ వరద ముంపు ప్రాంతంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. 61, 62, 63, 64వ డివిజన్లలో సహాయక చర్యలను పర్యవేక్షించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బాధితులకు ఆహారం తీసుకెళ్లి మంత్రి పంపిణీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో ప్రజలను ముంపు ప్రాంతం నుంచి బయటకు తీసుకు వచ్చేలా మంత్రి చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులు, సహాయక బృందాలను సమన్వయం చేస్తూ ప్రజలకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో అధికారులు జాప్యం చేస్తే కఠిన చర్యలుంటాయని మంత్రి జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# సంపాదకీయం

బుధవారం 04-09-2024

## జలవిలయాల ప్రభావం తగ్గించలేమా

సరిగ్గా నెల రోజుల క్రితం? జులై 30 కేరళలో వయనాడ్‌లో ఆకాశం బద్దలైంది. కొండలు కూలిపోయాయి. ఊళ్లు నామరూపాలు లేకుండా పోయాయి. 392 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఏ రోజుకారోజు కేరళ వరదలు సృష్టించిన విధ్వంసం తాలుకూ చేదు జ్ఞాపకాలు ఏదో ఒక రూపంలో స్థానికుల్ని వెంటాడుతునే ఉన్నాయి. నిలువ నీడ లేకుండా మిగిలిన పోయిన కుటుంబాల ఇప్పట్లో తేరుకునేలా కనిపించడ లేదు. యావత్ దేశం కేరళను ఆదుకునేందుకు ముందుకొచ్చింది. ఆగస్ట్ 2024 వర్షాలు స్టిల్ కంటిన్యూ? అయినా వర్షాకాలం వర్షాలు కాక.. ఎండలు కాస్తాయా అన్న వాళ్లు లేకపోలేదు. కానీ ఈ వర్షాలు వర్షాకాలం వర్షాల్లా కురిస్తే.. మనం ఇంత ఘనం మాట్లాడుకోవాల్సిన పని లేదు. మహారాష్ట్రను ముంచేసింది. ముంబై మహానగరం కూడా వర్షాలకు అల్లాడిపోక తప్పలేదు. ఆ పై గుజరాత్‌ను గజగజలాడించాయి. ఇప్పటికే మూడు పదలుకుపైగా ప్రాణాలు పోయాయి. సుమారు 20 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే ఈ ఏడాది నైరుతి ముందే వచ్చినా వర్షాలు ఆలస్యమయ్యాయి. జూలై 3-4 వారాల వరకు పెద్దగా వర్షాల జాడే లేదు. ఎగువన కర్నాటక, మహారాష్ట్రాలలో కురిసిన వర్షాల ధాటికి క్రమంగా ప్రాజెక్టులు నిండటం మొదలైంది. ఆపై తెలుగు రాష్ట్రాల్లోనూ వరణుడు కరుణించడంతో నాలుగైదు రోజుల క్రితం వరకు అన్ని ప్రాజెక్టులు కళకళలాడుతూ కనిపించాయి. ఆగస్టు కూడా ముగిసి సెప్టెంబర్ వస్తూ ఉండటంతో.. ఈ ఏడాదికిక వర్షాలు సరిపోతాయనుకున్నారంతా.. బట్? జూలై 30 కేరళను అతలాకుతలం చేసేస్తే? సరిగ్గా నెల రోజుల్లో అంటే ఆగస్టు 30-31 తెలుగు రాష్ట్రాలను ముంచేశాడు వరుణుడు. ఇప్పటికి ఎన్ని సార్లు వాయుగుండాలు రాలేదు.. అయినా.. ఈ వాయుగుండం సృష్టించినంత విలయం బహశా.. గడిచిన కొన్నేళ్లలో ఎప్పుడూ జరగలేదేమో.. ఎక్కడో ఉత్తరాంధ్రలో కళింగపట్నం దగ్గర తీరం దాటిన వాయుగుండం కృష్ణా, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఇంత బీభత్సం సృష్టిస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. నిజానికి వాయుగుండం తీరం దాటిన శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం ప్రాంతంలో మామూలు వర్షమే పడింది. పెద్దగా ఈదురు గాలులు కూడా లేవు. దీంతో అక్కడ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ అంతంత మాత్రం ప్రభావం ఉంటుందనుకున్న కృష్ణా-గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోనూ ఇటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మాత్రం రికార్డు స్థాయి వర్షాలు నమోదయ్యాయి వాయుగుండం తీరం దాటిన ప్రాంతంలోనే దాని ప్రభావం ఉంటే.. ఈ స్థాయిలో ఆస్తినష్టం సంభవించి ఉండేది కాదు. ఎందుకంటే తీరం దాటిన ప్రాంతంలో విజయవాడ నగరం.. దాని చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉండేంత జన సాంద్రత ఉండదు. ఇళ్లు, భవనాలు కూడా ఉండవు. పైగా ఆ ప్రాంతంలో ఉన్నవన్నీ గ్రామాలే. కానీ వాస్తవం వేరుగా ఉంది. విజయవాడ-గుంటూరు-ఖమ్మం-నల్గొండ.. ఈ ప్రాంతాల్లోనే కాదు. కానీ రెండు రాష్ట్రాల్లోని ఆ నాలుగు జిల్లాల్లో ఉన్న ప్రభావం తెలంగాణలోని మిగిలిన జిల్లాల్లో లేదు. అటు ఏపీలోని విజయవాడ-గుంటూరు, ఇటు తెలంగాణలో ఖమ్మం-నల్గొండ.. ఈ నాలుగు జిల్లాలు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న జిల్లాలు. అలాగే హైదరాబాద్ మహానగరాన్ని ఏపీతో కలిపే జిల్లాలు. దీంతో ఆ నాలుగు జిల్లాల్లో కురిసిన వర్షాలు, అక్కడ సంభవించిన వరదల వల్ల ప్రభావితమైన ప్రజల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఖమ్మం, నల్గొండలో కురిసిన వర్షాల ధాటికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారులు నీటి మునిగాయి. దీంతో రాకపోకలకు బ్రేక్ పడింది. కేవలం విజయవాడ-హైదరాబాద్ రోజుకి సుమారు 24వేల వాహనాలు తిరుగుతాయి. దీంతో గడిచిన 24 గంటలుగా అక్కడ రాకపోకలు స్తంభించడంతో రెండు రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు రైల్వే లైన్లు కూడా దెబ్బతినడంతో విజయవాడ మీదుగా నడిచే 130 రైళ్లను రద్దు చేశారు. విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య కె సముద్రం వద్ద రైల్వేట్రాక్ దెబ్బతినడంతో చాలా రైళ్లపై ప్రభావం పడింది. ఏపీలో విజయవాడ పరిస్థితి అలా ఉంటే.. తెలంగాణ రాష్ట్రానికొస్తే.. ఇక్కడ ఖమ్మం జిల్లాపై ఆ స్థాయిలో ప్రభావం పడిందని చెప్పొచ్చు. శనివారం రాత్రి ఖమ్మం నగరంలో కురిసిన వర్షం ధాటికి జనం అల్లాడిపోయారు. చాలా ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరింది. దానికి తోడు మున్నేరు వాగు పొంగడంతో కట్టుబట్టలతో జనం మిగిలిపోయిన పరిస్థితి నెలకొంది. ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సెల్ టవర్లు పని చెయ్యలేదు. కొన్ని ప్రాంతాల్లో ఊరేదో.. చెరువేదో.. నది ఏదో కూడా తెలుసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారి కొట్టుకుపోయింది. పాలేరు వరద ఉధృతికి కూసుమంచి దగ్గర హైవే ధ్వంసమైంది. మంత్రి పొంగులేటి నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో వరదలో చిక్కుకున్నాయి. జనం కట్టుబట్టలతో మిగిలిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. భద్రచాలం వద్ద గోదావరికి గతంలో సెప్టెంబర్ నెలలో కూడా వరదలు ముంచెత్తిన చరిత్ర ఉండటంతో స్థానికులు భయం భయంగా కాలం గడుపుతున్నారు. జులై-ఆగస్టు.. రెండు నెలలు కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు తీరని వ్యధను మిగిల్చాయి. మరి సెప్టెంబర్ సంగతేంటి..? ఈ నెలలో పరిస్థితి ఎలా ఉండబోతోంది..? గడిచిన 2 నెలలు చూసిన తర్వాత సహజంగానే అందరి దృష్టి ఈనెలపైనే ఉంది. గడిచిన ఐదేళ్లలో సెప్టెంబర్లోను తుపానులు బీభత్సం సృష్టించాయి. 2018లో ఒడిషాలో, 2021లో గుజరాత్, ఏపీ, ఒడిషా రాష్ట్రాల్లో వర్షాలు వణకుపుట్టించాయి.

# ఢిల్లీ మద్యం పాలసీ కేసు.. కేజ్రీవాల్, దుర్గేష్ పాఠక్‌లకు కోర్టు సమన్లు..



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి సీబై దాఖలు చేసిన చార్జిషీట్‌ను ఢిల్లీ కోర్టు పరిగణలోకి తీసుకున్నది. ఈ మేరకు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు దుర్గేష్ పాఠక్‌లకు సమన్లు జారీ చేసింది. ఈ కేసు విచారణ సెప్టెంబర్ 11న విచారణ జరుగనున్నది. ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ మాజీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌ను విడుదల చేస్తూ ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఆయనకు కోర్టు బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మనీలాండరింగ్ కేసులో జూన్ 20న ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జులై 14న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. సుప్రీంకోర్టును ఆశ్రయించే ముందే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. ప్రస్తుతం సీబీఐ కేసులో ఆయన జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

# నిందితుడికి మరణశిక్ష విధించాలి.. సీబీఐని డిమాండ్ చేసిన దీదీ

కోల్‌కతా: కోల్‌కతాలో ట్రైనీ వైద్యురాలి ఘటనలో నిందితుడికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నామని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తెలిపారు. ఇవాళ రాష్ట్ర అసెంబ్లీలో అపరాజిత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. ఆగస్టు 9వ తేదీన లేడీ డాక్టర్ మృతిచెందిన తర్వాత.. ఆ రోజే ఆమె పేరెంట్స్‌తో మాట్లాడినట్లు చెప్పారు. వాళ్ల ఇంటికి వెళ్లడానికి ముందే.. ఆడియో, వీడియో, సీసీటీవీ ఫుటేజ్‌ను అందజేసినట్లు చెప్పారు. ఆదివారం వరకు సమయం ఇవ్వాలని ఆ డాక్టర్ పేరెంట్స్‌ను కోరామని, ఒకవేళ దోషిని పట్టుకోకుంటే అప్పుడు కేసును సీబీఐకి అప్పగిస్తామని చెప్పామన్నారు. కానీ పోలీసులు 12 గంటల లోపే నిందితుడిని పట్టుకున్నారని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును పరిష్కరించాలని పోలీసులకు చెప్పినట్లు సీఎం వెల్లడించారు. కానీ కేసును సీబీఐకి అప్పగించారని, అందుకే సీబీఐ ఈ కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని, నిందితుడికి మరణశిక్ష విధించాలని ముందు నుంచి డిమాండ్ చేస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. అమ్మాయి హక్కులను రక్షించేందుకు ప్రతి రోజు పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. మహిళ పట్ల జరుగుతున్న వివక్షను రూపుమాపేందుకు 1981లోనే ఐక్యరాజ్యసమితి కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఆడ పిల్లల రక్షణ కోసం గళం వినిపిస్తున్న ప్రతి ఒక్కరికీ తాను కంగ్రాట్స్ చెబుతున్నట్లు సీఎం వెల్లడించారు. కోల్‌కతా ఆర్జీ కర్ కాలేజీ ఘటనలో ఇప్పటికే ప్రధాని మోదీ రెండు సార్లు లేఖలు రాసినట్లు చెప్పారు. ఆయన నుంచి తనకు రిప్లై రాలేదని, కానీ కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ నుంచి సమాధానం వచ్చినట్లు తెలిపారు. రేపిస్టులకు కఠిన శిక్ష విధించాలని కోరుతూ ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అపరాజిత బిల్లు పాసైంది.




# బెజవాడపై కన్నెర్ర చేసిన బుడమేరు




విజయవాడ, సెప్టెంబర్ 3 మనిషి ప్రకృతి ముందు ఎంత అల్పుడో మొన్న కేరళలోని వయనాడ్ బీభత్సం తెలియజేస్తే లేటెస్ట్‌గా బెజవాడ వరదలు మరోసారి కన్నెర్రశాయి. ముఖ్యంగా విజయవాడ సిటీ మధ్యలో ప్రవహించే బుడమేరు అనే చిన్న నది నిజానికి నది అని పిలిచినా ఇది ఒక పెద్ద సైజు కాలువ అని చెప్పుకోవచ్చు) ఈరోజు నాలుగు జిల్లాల ప్రజలను బెంబేలెత్తిస్తోంది. విజయవాడ సిటీ అయితే రెండు రోజులుగా నిద్ర పోవడం లేదు. సగానికిపైనే నగరం మొత్తం నీటిలో మునిగిపోయింది. విజయవాడ శివారు గ్రామాలు, ఏరియాలు పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. సింగ్‌నగర్, రామకృష్ణాపురం, నందమూరినగర్, నున్న, విజయవాడ వన్‌టౌన్, కృష్ణలంక, ఇబ్రహీంపట్నంలలో ఇళ్ళలోకి నీరు చేరిపోయింది. రామవరప్పాడు రైల్వే స్టేషన్ అయితే మొత్తానికి నీట మునిగింది. బుడమేరు వాగు తన విశ్వ రూపాన్ని చూపిస్తోంది. దాని కట్ట తెగిపోవడంతో విజయవాడను ముంచెత్తింది. చాలామంది ప్రజలు మునిగిపోయిన ఇళ్ళలోనే ఇంకా చిక్కుకు పోయారు. వారిని కాపాడటానికి కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్పీడ్ బోట్లు, హెలికాప్టర్లు ప్రత్యేకంగా విజయవాడ చేరుకున్నాయి. ఇంతటి విధ్వంసాన్ని సృష్టించిన బుడమేరు కథేంటి. దానివరదను ఎందుకు అంచనా వేయలేకపోయారు అనే విషయాల్లోకి వెళితే చాలా అంశాలు బయటకు వస్తాయి. బుడమేరు అనేది మైలవరం కొండల్లో పుట్టిన ఒక పెద్ద వాగు. అయితే చరిత్రలో చాలా ఏళ్ళ నుంచి దానిని నదిగానే పరిగణిస్తూ అంటారు. ఏడాది పొడువునా ఏదో ఒక స్థాయిలో దీన్లో నీళ్ళు ఉంటాయి. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల మధ్య విస్తరించి ఉన్న అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరుకు నీటిని సప్లయి చేసే అతి పుట్టిన ప్రాంతం నుంచి దాదాపు 170ని.ఎ దూరం ప్రవహించే బుడమేరులో ఏటా 10 వేల నుంచి 11 వేల క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అయితే 2005 ప్రాంతంలో వచ్చిన వర్షాలకు బుడమేరులో ఏకంగా 75 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది అని చెబుతారు. అప్పుడే విజయవాడ చాలా వరకూ దెబ్బతింది. ఆ తరువాత 2009లో మరోసారి అలాంటి పరిస్థితే ఎదురైంది. బుడమేరు వాగు తన ప్రయాణంలో చాలా మలుపులు మెలికలు తిరుగుతూ ఉంటుంది. దానివల్ల ఎక్కువ ప్రవాహం వచ్చినపుడు అది గట్టు దాటి చుట్టూ ఉన్న ప్రాంతాలకు చేరిపోతూ ఉండేది. అందుకే ఈ నదికి బెజవాడ దుఃఖ:దాయని అని పేరు పడింది. 2005లో వచ్చిన భారీ వరదలు చూసిన ఇరిగేషన్ శాఖ బుడమేరు నది పొడవునా ఒక రిటైనింగ్ వాల్ నిర్మించాలనే సూచన చేసింది. దీనిపై అప్పట్లో కొంతమేర వర్క్ జరిగినా తరువాత పూర్తిగా పక్కన పెట్టేశారు. బుడమేరు నుంచి నీరు రెండు భాగాలుగా ఒకటి డైరెక్ట్‌గా కొల్లేరు చేరుకుంటే మరొకటి కృష్ణలో కలుస్తుంది. ఈ కృష్ణలో కలిసే భాగం మధ్యలో పోలవరం నుంచి వచ్చే కాలువతో చేరుతుంది. కొల్లేరుకు వెళ్ళే నది మధ్యలో కృష్ణ నుంచి విజయవాడ సిటీ మధ్యగా ప్రవహించే ఏలూరు కెనాల్‌లో కలుస్తుంది. బుడమేరు ప్రవహించే ప్రాంతంలో ఈ రెండు దశాబ్దాల్లో విపరీతంగా భూ ఆక్రమణలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు పెరిగాయి. ఈ ప్రాంతాల్లో తక్కువ రేటుకే స్థలం లభిస్తుండడంతో పేద మధ్య తరగతికి చెందిన ప్రజలు కొనుగోలు చేసి ఇళ్ళు కట్టుకున్నారు. ఓటు బ్యాంకు పాలిటిక్స్ వారికి అండగా నిలబడడంతో అధికారులు కూడా మిన్నకుండి పోయారు అనే ఆరోపణలు ఉన్నాయి. దానితో బుడమేరు ప్రవహించే చాలా భాగం ఆక్రమణకు గురైంది. ఇప్పుడు భారీ వర్షాలు కురియడంతో పైనుంచి వచ్చిన వరద నీరు ఆ ఆక్రమణలను ముంచేసింది. దానితో బెజవాడ కనీవినీ ఎరుగని విధ్వంసాన్ని ఎదుర్కొంటుంది. గుంటూరు, ఏపీకి క్రొత్త రాజధానిగా నిర్మించాలని చూస్తున్న ప్రభుత్వ ఆలోచనలకు ఈ వరదలు దాగున్న పెద్ద ప్రమాదాన్ని తెలియజేశాయి. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో బుడమేరుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూచనలతో రిటైనింగ్ వాల్ నిర్మించడంతోపాటు నదీ పరివాహక ప్రాంతంలోని ఆక్రమణలను తొలగిస్తేనే బుడమేరుతో బెజవాడకు ఉన్న ప్రమాదం తొలగుతుంది

# సజ్జలను సైడ్ చేసేశారా.?

విజయవాడ, సెప్టెంబర్ 3, వైసీపీలో నాయకుల వాదన అంతా అప్పటి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చుట్టూనే తిరుగుతోంది. ఆయన వల్లే పార్టీకి కష్టాలు ఏర్పడ్డాయని.. ఆయన నిర్ణయాలే పార్టీని ముంచేశాయని చాలా మంది నాయకులు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు.. ప్రభుత్వంలోనూ సజ్జల కీ రోల్ పోషించారు. అంతా ఆయన కనుసన్నల్లోనే వ్యవహారాలు సాగాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు.. ఇలా ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా.. సజ్జల సర్ చెప్పాల్సిందే. అంతేకాదు.. నియోజకవర్గాల్లో విభేదాలు, వివాదులు చోటు చేసుకున్నప్పుడు కూడా.. పంచాయతీలు చేసింది సజ్జలే. అయితే.. అప్పట్లో అంటే.. ఆయన మాటకు కట్టుబడో.. లేక భయపడో నాయకులు వ్యవ హరించారు. కానీ, పార్టీలో ఓటమికి కూడా ఆయనే కారణమన్న భావన ఉంది. ముఖ్యంగా పార్టీలో నాయకు లను మార్పు చేసిన విషయం తెలిసిందే. సుమారు 85 నియోజకవర్గాల్లో నాయకులను మార్పు చేశారు. వేరే వారిని కూడా నియమించారు. ఈ మార్పులకు సజ్జలే కారణమన్నది ఒక విమర్శ. గుంటూరు వెస్ట్‌లో మద్దాలి గిరిని తప్పించడం వెనుక.. సజ్జల కీలక పాత్ర పోషించారని అంటారు. దీంతో గిరి ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయి.. కనీసం పార్టీ తరఫున కూడా ప్రచారం చేయలేక పోయారు. ఇలా.. చాలా నియోజకవర్గాలలో జరిగింది. అదేవిధంగా రాయదుర్గం ఎమ్మెల్యేకు టికెట్ రాకపోవడానికి కూడా సజ్జలే కారణమన్నది బహిరంగ రహస్యం. అలానే.. నెల్లూరులోనూ కీలక నేతలు దూరం కావడానికి కూడా ఆయనే కారణమని తెలుస్తోంది. ఇలా ఎన్నికలకు ముందు పార్టీని శాసించిన.. సజ్జలను తప్పించాలన్నది ఇప్పుడు నాయకుల డిమాండ్.



# వరద బాధితుల సహాయార్థం దాతలు ముందుకు రావాలి

## ఎమ్మెల్యే బొలిశెట్టి పిలుపు

తాడేపల్లిగూడెం,కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరద ముంపు లో ఉన్న బాధితులను ఆదుకోవడానికి తాడేపల్లిగూడెం లోని దాతలు ముందుకు రావాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారుచేసి పంపిణీకి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి విజయవాడకు పంపించారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. వరద ముంపు లో ఉన్న వారిని ఆదుకునేందుకు తాను సైతం సిద్ధంగా ఉన్నానని తన వంతు సహకారాన్ని కూడా వరద బాధితులకు అందిస్తున్నట్లుగా తెలిపారు. స్థానిక భారతీయ విద్యా భవన్ ప్రాంగణం నుంచి సుమారు పది వాహనాల్లో ఆహార పొట్లాలను వరద ప్రభావిత ప్రాంతాలకు పంపించారు. ముందు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను మనం కాపాడుకోవాలని ఎవరు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో తొలుత ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు

# ఎరువు, పురుగు మందుల దుకాణాల తనిఖీ

సి.బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలోని ఎరువు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు .పోలకల్ గ్రామంలో ఉన్న ఎరువు పురుగు మందుల దుకాణాలను అయినా శ్రీ సాయి రైతు సేవ కేంద్రం మరియు అన్నపూర్ణ ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పలు రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం స్టాక్ నిల్వలను తనిఖీ చేశారు మండలంలో ఎక్కడ ఎరువుల కొరత

లేదని రైతులకు అందుబాటులో అన్ని దుకాణాలయందు మరియు రైతు సేవా కేంద్రాల యందు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి గారు తెలియజేశారు. అదేవిధంగా రైతులకు తప్పనిసరిగా బిల్లు ,రసీదు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఎరువుల యొక్క నిల్వ ఈపాస్ యంత్రంలో ఫిజికల్ గా వ్యత్యాసం లేకుండా సరిగా ఉండేటట్లు చూసుకోవాలని డీలర్లకు వ్యవసాయ అధికారి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 16 నుండి 18వ తేదీ వరకు

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

తిరుపతి,తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 15వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, మృత్సంగ్రహణం,సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 16వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 17న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 18న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు ) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 10వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 15వ తేదీన అంకురార్పణ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 16వ తేదీ అష్టదళ పాద పద్మారాధన సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 16, 17, 18వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది. శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 10వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

# సెప్టెంబరు 9న శ్రీ తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవాలు

తిరుమలప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సెప్టెంబరు 9వ తేదీ తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఉదయం 9.30 గంటల నుండి 16 మంది ప్రముఖ పండితులు శ్రీ తిరుమల నంబి జీవిత చరిత్రపై ఉపన్యసించనున్నారు. శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన శ్రీ తిరుమలనంబి శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం ప్రారంభించారు. వీరు భగవద్రామానుజుల వారికి స్వయాన మేనమామ, గురుతుల్యులు. వీరు రామానుజుల వారికి రామాయణ పఠనం శ్రీ తిరుమలనంబికి సంబంధించిన ఒక కథ ప్రచారంలో ఉంది. తిరుమలనంబి శ్రీవేంకటేశ్వరస్వామివారి అభిషేకానికి సంబంధించిన పవిత్రజలాలను తిరుమల ఆలయానికి 8 కి.మీ దూరంలో ఉన్న పాపవినాశనం తీర్థం నుండి తీసుకొచ్చేవారు. ఒకరోజు ఆయన పాపవినాశనం నుండి నీటిని కుండలో తీసుకొస్తుండగా సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామివారు తిరుమలనంబి భక్తిని పరీక్షించాలని భావించి ఒక వేటగాని రూపంలో వచ్చి దాహంగా ఉందని, తాగడానికి నీళ్లు కావాలని ఆడిగారు. అంతట వేటగాని రూపంలో ఉన్న స్వామివారు రాయి విసిరి కుండకు చిల్లుచేసి నీరు తాగారు

# వరదలతో పంటపొలాల మునక

**ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం**

**మూడున్నర లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న వరి పంట**

**ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం**

విజయవాడ,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): ఏపీలో వర్షాలకు దాదాపుగా ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమికంగా తేల్చారు. క్షేత్రస్థాయి పర్యటన తర్వాత దీనిపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక ఇస్తారు. రాష్ట్రంలోని ఇరవైకిపైగా జిల్లాలపై వర్షాల ప్రభావం ఉందని వీటిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో భారీ నష్టం జరిగినట్టు గుర్తించారు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లాపై ప్రభావం ఎక్కువగా ఉందంటున్నారు. భారీ వర్షాలు, వరదలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. విజయవాడ లోని కొన్ని ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. మూడు రోజులు అవుతున్నా ఇంకా ముంపు వీడటం లేదు. ప్రభుత్వం వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రస్తుతానికి పునరావాసం, బాధితులకు నిత్యవసరాలు అందివ్వడంలో బిజీగా ఉన్న ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనాలపై కూడా దృష్టి పెట్టింది. ఈ వర్షాలకు సుమారు మూడున్నర లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోనే ఎక్కువగా నష్టం వాటిల్లింది. ఈ జిల్లాల్లోల దాదాపు మూడు లక్షల ఎకరాల్లో పైరు నీటిలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. తర్వాత గోదావరి జిల్లాల్లో దాదాపు 30 వేలకుపైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు చెబుతున్నారు. వర్షాల వల్ల ఎకరాకు 15వేల వరకు నష్టం వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇలా పంటలు దెబ్బతిన్న వారిలో వరిరైతులతోపాటు పత్తి, మొక్కజొన్న, మినుము, పెసర రైతులు కూడా ఉన్నారు. వేల ఎకరాల్లో పత్తి నీట మునిగిందని చెబుతు న్నారు. వర్షాల వల్ల పంట దెబ్బతినడమే కాకుండా చీడపీడలు కూడా చుట్టుముడతాయని అంటున్నారు. వరదల కారణంగా ఏపీలో 19 మంది మృతి చెందినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా ఇద్దరి ఆచూకీ తెలియడం లేదని పేర్కొంది. దాదాపు రెండు వేల కిలోమీటర్ల వరకు రహదారులు దెబ్బతిన్నట్టు అంచనా వేస్తోంది. ఇప్పటికే నీట మునిగిన ప్రజలు 176 పునరావాస కేంద్రాల్లో ఉంటున్నట్టు పేర్కొంది. వీళ్ల కోసం ప్రత్యేకంగా 171 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపింది. సహాయక చర్యల్లో 36 ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిరంతరం పని చేస్తున్నాయని వివరించింది. బాధితుల కోసం 3 లక్షల ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ రెడీగా ఉన్నట్టు ప్రకటించింది. వీటిని అందించేందుకు బోట్లు, డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయం తీసుకున్నట్టు తెలిపింది ప్రభుత్వం. ఇలా భారీగా వచ్చిన వరదల కారణంగా రహదారులు, ఇళ్లు, పంటలు, ఇతర మౌలిక వసతులుపూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రస్తుతానికి ఇంకా ప్రజలు ముంపు ప్రాంతాల్లో ఉన్నందున వారికి చేయాల్సిన సాయంపైనే ఎక్కువ ఫోకస్ పెడుతోంది. ఓవైపు బాధితులకు సాయం చేస్తూనే...మరోవైపు విద్యుత్ పునరుద్ధరణ పనులు, రహదారుల పునర్‌నిర్మాణం చేస్తోంది.

# ఆ పదిపైనే ఆశలు...

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3,2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అయితే కొత్తగా ఏర్పడిన తెలంగాణ పదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించింది. కానీ, ఆంధ్రప్రదేశ్ ఉన్న వనరులను కోల్పోవడంతో అభివృద్ధి చెందలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ సర్కార్.. అమరావతిని రాజధానిగా ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టింది. కానీ, 2019 ఎన్నికల్లో అధికారం కోల్పోవడం, వైసీపీ అధికారంలోకి రావడంతో మళ్లీ అంతా మారిపోయింది. వైసీపీ అమరావతిని కేవలం శాసన రాజధానిగానే చేస్తామని ప్రకటించింది. కర్నూల్‌ను న్యాయ రాజధానిగా, విశాఖను అడ్మినిస్ట్రేషన్ రాజధానిగా చేస్తామని తెలిపింది. దీంతో అమరావతిలో నిర్మాణాలు ఆగిపోయాయి. కోర్టు కేసుల కారణంగా మూడు రాజధానుల అంశం ముందుకు సాగలేదు. కేవలం బటన్లు నొక్కడం, డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా సంక్షేమం అందిస్తున్నామని భావించిన జగన్ ప్రభుత్వం కనీసం రోడ్లను కూడా అభివృద్ధి చేయలేదు. ఈ నేపథ్యంలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా కావాలని తిరిగి టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ప్రస్తుతం అభివృద్ధిపైనే దృష్టి పెట్టారు. రాష్ట్రాన్ని ప్రగతిశీల రాష్ట్రంగా మార్చేందుకు రాబోయే ఐదేళ్లలో 10 ప్రాంతాలను జాబితా చేసింది. అమరావతిలో రాజధాని నగరం నిర్మాణం, నదుల అనుసంధానం, నైపుణ్య గణన, పరిశ్రమలు, సేవలు, జనాభా నిర్వహణ వంటి కొన్ని కీలకమైన అంశాలని అధికారిక ప్రకటనలో పేర్కొంది.స్మార్ట్ ఫారెస్ట్ సిటీ?మెక్సికో, టెలోసా?అమెరికా, ది లైన్?సౌదీ అరేబియా, ఓషియానిక్స్‌తోపాటు ప్రపంచంలోని ఆరు అత్యంత భవిష్యత్ నగరాల్లో ఒకటిగా అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరం ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. అమరావతిని రాష్ట్ర గ్రోత్ ఇంజిన్‌గా పరిగణిస్తామని చంద్రబాబు ప్రకటించారు.. దానికి అనుగుణంగా, టీడీపీ ప్రభుత్వం 2014 ? 2019 మధ్య కాలంలో దాని అభివృద్ధికి భారీగా ఖర్చు చేసింది. తాజాగా రాజధాని ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీని కోసం 2014లో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయబడింది. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కీలకమైన రాజధాని నగరం? 8,603 విస్తీర్ణంలో పెద్ద రాజధాని ప్రాంతం రెండింటిని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.ఇక ఏపీలో నదుల అనుసంధానం ద్వారా మెరుగైన నీటి నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా వంశధారను నాగావళి, కృష్ణ, గోదావరి, పెన్నా నదులతో అనుసంధానం చేసి సాగునీరు, తాగు, పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవాలని భావిస్తోంది. తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి కీలకమైన బహుళార్ధసాధక పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్లాన్ చేసింది.ఏపీలో జనాభా నిర్వహణలో భాగంగా, రాష్ట్రం తగినంత ఉత్పాదక శ్రామిక శక్తిని కలిగి ఉండేలా సంతానోత్పత్తి రేటును పెంచడానికి తగిన ప్రాధాన్యతతో ప్రభుత్వం జనాభా నియంత్రణ నుంచి సమతుల్యత వైపుకు వెళుతోంది.ఇక తర్వాత ఫోకస్ ఏరియా 'పీ?4' అంటే పీపుల్?పబ్లిక్?ప్రైవేట్? పార్టనర్‌షిప్. వృద్ధి రేటును పెంచడంలో ఇది ఉత్ప్రేరక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. ఇందులోని ప్రధాన లక్ష్యాలు ప్రభుత్వ జోక్యం ద్వారా ఉన్నవారు, లేనివారి మధ్య అంతరాన్ని తగ్గించడం (ఆర్థిక అసమానతలను తగ్గించడం) , పేదలకు సహాయం చేయడానికి ధనికులను ప్రేరేపించడం.. ఉత్పత్తి పెంచడం.. సామర్థ్య నిర్మాణం , పరిశ్రమలు , వ్యాపారాలను హ్యాండ్‌హోల్డింగ్ చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ చాలా బలంగా ఉన్న రంగాలలో ఉపాధి కల్పిస్తారు.పరిశ్రమలు, పర్యాటకం, సేవల రంగాలను ప్రోత్సహించడం అనేది నాణ్యమైన ఉత్పాదకతను సాధించడమే లక్ష్యంగా ఉన్న మరొక ఫోకస్ ప్రాంతం. లక్ష్యాలలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడం, ముఖ్యంగా తయారీ పరిశ్రమలు.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెట్టుబడులను ఆకర్షించడం, యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చడం చేస్తారు.పారిశ్రామిక ఉద్యానవనాలలో అత్యుత్తమ అంతర్గత మౌలిక సదుపాయాలను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ?ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, పునరుత్పాదక శక్తి, టెలికమ్యూనికేషన్స్, కెమికల్ మ్యానుఫ్యాక్చరింగ్ సబ్‌సెక్టార్‌లకు ప్రాధాన్యతనిస్తూ కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తారు.. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలో కొత్త పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి చర్యలు చేపడుతారు.ప్రభుత్వం పునరుత్పాదక శక్తిని, ప్రత్యేకించి విపరీతమైన పరిధిని కలిగి ఉన్న సౌరశక్తిని వినియోగించుకోవడం, విద్యుత్ చలనశీలత సామర్థ్యాన్ని గ్రహించడం లక్ష్యంగా పెట్టుకుంది. విజన్?2047, అన్నా క్యాంటీన్లు , సముద్రం , విమానాశ్రయాల అభివృద్ధి, రహదారి మౌలిక సదుపాయాలు కల్పించి ఏపీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తారు.

# కడప స్టీల్ ప్లాంట్‌పై చర్యలు తీసుకోండి

కడప ఏపీసీసీ ఛీఫ్ వై ఎస్ షర్మిల మంగళవారం నాడు కడప జిల్లా కలెక్టర్‌ను కలిసి స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై తక్షణం చర్యలు చేపట్టాలని వినతి పత్రం ఇచ్చారు.తరువాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కడప స్టీల్ ప్లాంట్ వైఎస్సార్ సంకల్పం. ఇక్కడ స్టీల్ ప్లాంట్ స్థాపించి 25 వేల మందికి ప్రత్యక్ష ఉపాది కల్పించాలని అనుకున్నారు. లక్ష మందికి పరోక్ష ఉపాధి కల్పించాలని అనుకున్నారు. 20 వేల కోట్ల పెట్టుబడులతో, 20 మిలియన్స్ టన్స్ ఉత్పత్తి సామర్థ్యం తో కడప స్టీల్ ప్లాంట్ స్థాపనను అంతా సిద్ధం చేశారు. 10 వేల ఎకరాల్లో ప్లాంట్ విస్తరణకు అంతా సిద్ధం చేశారు. 2007 జూన్ 10 న శంకుస్థాపన కూడా చేశారు.అయన మరణం తర్వాత? స్టీల్ ప్లాంట్ నిర్మాణం పునాది రాయిగానే మిగిలిందని అన్నారు. 2019 డిసెంబర్ 23 న మళ్లీ స్థలాన్ని మార్చి శంకుస్థాపన చేశారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ చెప్పిన మాట. ఎన్నికలకు ఆరు నెలల ముందు టెంకాయ కొడితే మోసం అంటారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే టెంకాయ కొడితే చిత్తశుద్ధి అంటారు.. కడప స్టీల్ ఫ్యాక్టరీ కట్టి జన్మనిచ్చిన జమ్మలమడుగు రుణం తీర్చుకుంటా అన్నారు. కడప స్టీల్ పై మాకుంది చిత్తశుద్ధి అన్నాడు. ?మూడేళ్లలో పరిశ్రమ పూర్తి చేస్తా అని హామీ ఇచ్చాడు. ?లిబర్టీ స్టీల్, ఎస్సార్ స్టీల్ కంపెనీలకు ప్లాంట్ పనులు అపగించారు. 15 వేల కోట్లతో ప్లాంట్ కడతాం అని చెప్పాడు. మూడేళ్లు కాలాయాపన చేసి జగన్ సైతం ఎన్నికలకు ఏడాది ముందు మళ్లీ ఆయన పాలనలో రెండో సారి శంకుస్థాపన చేశాడని అన్నారు.2023 ఫిబ్రవరి 15 న అదే స్టీల్ ప్లాంట్ కి జగన్ మళ్లీ శంకుస్థాపన చేశాడు. 8,800 కోట్లతో జిందాల్ స్టీల్ తో ఒప్పందం చేశాడు. 3500 ఎకరాల భూమిని జిందాల్ కి అప్పగించాడు. జగన్ వేసిన శంకుస్థాపన శిలాఫలకం దిష్టిబొమ్మలా మారిందే తప్పా . విభజన చట్టం ప్రకారం కేంద్రం స్టీల్ ప్లాంట్ నిర్మించి ఇవ్వాలి. కానీ కడప స్టీల్ ప్లాంట్ కి కేంద్రం ఏమి చేయదు అని పార్లమెంట్ వేదికగా మోదీ సర్కార్ తేల్చి చెప్పింది. కడప స్టీల్ లాభదాయకం కాదు అన్నారు. సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యపడదు అన్నారు. కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే కట్టుకోండి అని రాయలసీమ ప్రజలను మోసం చేశారు. కడప స్టీల్ అంటే టెంకాయలు కొట్టే ప్రాజెక్ట్ గా మార్చారు. శంకుస్థాపనల ప్రాజెక్ట్ గా మార్చారు. ముఖ్యమంత్రులు మారితే స్థలాలు మార్చే ప్రాజెక్ట్ గా మార్చారు. అంతే తప్పా ఎవరికి చిత్తశుద్ధి లేదని అన్నారు.షజిందాల్ కంపెనీ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. పైగా పదే పదే తాడేపల్లి ప్యాలెస్ లో సజ్జన్ జిందాల్ కలుస్తుంటే కడప స్టీల్ వేగవంతం చేస్తున్నారు అనుకున్నారు. కాని ఒక మహిళా కాదంబరి విషయం బయట పడే సరికి ఇందుకా.. అని ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి. పదే పదే జగన్ ని కలుస్తుంటే కడప స్టీల్ మీద చిత్తశుద్ధి అనుకున్నాం. కానీ ఒక మహిళను కట్టడి చేసేందుకు స్కీమ్ లు వేశారని అర్థం అయింది. ఇది మామూలు మాస్టర్ ప్లాన్ కాదు. ?ఆడదాన్ని ఒక్క దాన్ని చేసి తొక్కాలని చూశారు. జె అండ్ జె ఇద్దరు కలిసి బుర్రలు పెట్టారు. జె స్వేర్ కలిసి కార్యాచరణ చేశారు. మీ బుర్రలు కడప స్టీల్ మీద పెట్టి ఉంటే ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయ్యేది. సజ్జన్ జిందాల్ గతంలోనే జగన్ గురించి చెప్పారు. ఇద్దరు మంచి దోస్త్ లు అని చెప్పాడు. జగన్ అన్నని అడుగుతున్నాం. రాష్ట్రానికి జిందాల్ ఏమి చేశాడు అని వేల ఎకరాలు భూములు కట్ట బెట్టారు. ?జిందాల్ కి 3500 ఎకరాలు అప్పగిస్తే ఎందుకు పనులు ప్రారంభించలేదు. జేత్వాణి ఒక డాక్టర్. ఆమె ఒక నటి. జేత్వాణి ది ఒక గొప్ప కుటుంబం. ఆమె ఒక కేసు పెడితే .. ఆమెను తొక్కాలని చూశారు. నిజంగా కాదంబరి మోసం చేయాలని చూస్తే జిందాల్ ఒక 50 నో 100 కోట్లు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకోనే వాడు కద. ఆమె న్యాయం కావాలని నిలబడింది. ?ఆమెను కట్టడి చేయడం కోసం ఐపీఎస్ అధికారులను ఉపయోగించారు. ఆమె మీద ఇది దారుణ చర్యఅని వ్యాఖ్యానించారు.

# అంబటి, పేర్ని లే వాయిస్ లా..

గుంటూరు, సెప్టెంబర్ 3, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత లీడర్ల గొంతులు మూగబోయాయి. కనీసం పార్టీ తరుపున మాట్లాడేందుకు నేత కూడా లేరు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు, అధికార ప్రతినిధులు, ప్రత్యేక సలహాదారులు ఇలా మూకుమ్మడిగా చుట్టుముట్టేవారు. అప్పటి ప్రతిపక్షంపై విరుచుకుపడే వారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఎందరో నేతలు క్యూ కట్టేవారు. అవతలి వారి నోటిని కట్టిపడేసేవారు. కానీ ఇప్పుడు ఇద్దరు నేతలు మాత్రమే తరచూ కనిపిస్తున్నారు. అధికార పార్టీ చేసే విమర్శలకు వారిద్దరు మాత్రమే సమాధానం చెబుతున్నారు. మిగిలిన నేతల నుంచి ఎటువంటి రెస్పాన్స్ లేకపోవడంపై పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. అధికారంలో లేనప్పుడు కూడా... ఒకరు పేర్ని నాని. మాజీ మంత్రిగా పనిచేసిన పేర్ని నాని అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు కూడా ఆయన దాదాపు ప్రతిరోజూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి దుమ్ము దులిపేవారు. చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కల్యాణ్ ఇలా ఎవరినీ వదలిపెట్టకుండా విమర్శించేవారు. పేర్ని నాని సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకుని మరీ నిఖార్సయిన జవాబిచ్చేవారు. మంత్రి పదవి కోల్పోయిన తర్వాత కూడా ఆయన మైకును వదలలేదు. ఇక గత ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. స్వచ్ఛందంగా పోటీ నుంచి తప్పుకుని తన కుమారుడికి అవకాశమివ్వాలని కోరగా జగన్ అందుకు అంగీకరించారు. అయితే పేర్ని కిట్టు గత ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత కూడా విపక్షంలోకి వచ్చిన తర్వాత సూటిగా, సుత్తిలేకుండా అధికార పక్షానికి సమాధానమిస్తున్నారు.జగన్‌ను విమానాశ్రయంలో రిసీవ్ చేసుకునే దగ్గర నుంచి కార్యకర్తల పరా?మర్శ వరకూ పేర్ని నాని యాక్టివ్ గా ఉన్నారు. తాను ఎన్నికల్లో పోటీ చేయనిది రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని పేర్ని నాని తెలిపారు. తాను తొలి నుంచి వై?ఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానని, ఆయన తనయుడు వైఎస్ జగన్‌తోనే తన రాజకీయ జీవితం కొనసాగుతుందని చెప్పారు. రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటానన్న పేర్ని నాని ఎన్నికలలో ఓటమి తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు. మచిలీపట్నం మాత్రమే కాకుండా పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి మరీ దాదాపు ప్రతి రోజూ అధికార పక్షానికి కౌంటర్ ఇస్తున్నారు. దీంతో వైసీ?పీ క్యాడర్ కూడా పేర్ని నానిని సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతుంది. ఒక మరో నేత అంబటి రాంబాబు. ఆయన కూడా మాజీ మంత్రిగా ప్రస్తుతం వైసీపీ వాయిస్ ను బలంగా వినిపిస్తున్నారు. ప్రధానంగా పోలవరంతో పాటు పోలింగ్ శాతం, ఈవీఎంలు ఇలా అనేక విషయాలపై తక్షణమే స్పందిస్తున్నారు. అంబటి రాంబాబు కూడా గతంలో అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ, జనసేన అధినేతలను తూర్పారపట్టేవారు. ఇరిగేషన్ మంత్రిగా చేసిన అంబటి రాంబాబు అనేక అంశాలపై ఇప్పటికీ యాక్టివ్ గా స్పందిస్తున్నారు. ఇద్దరు నేతలు తొలి నుంచి వైఎస్ జగన్ వెంట నడిచిన వారే. ఇద్దరూ కాపు సామాజికవర్గానికి చెందిన వారే. జగన్ సామాజికవర్గానికి చెందిన నేతలు ఎవరూ పెదవి విప్పక పోయినా వీరిద్దరూ వైసీపీకి మైకులుగా మారి కొంతవరకూ పార్టీని కొంత మేర ప్రజల్లోకి తీసుకెళుతున్నారు.

# అంతఃసౌందర్యమే ముఖ్యం!

## ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,సెప్టెంబర్3(ఆర్ఎన్ఎ): మనిషికి బాహ్య సౌందర్యం కన్నా..అంతఃసౌందర్యమే ముఖ్యం . అది లేకుండా బాహ్యంగా ఎంత అందంగా ఉన్నా రాణించలేరు. ఒకరోజు బుద్ధుడు కోసలరాజు ప్రసేనజిత్తు ఆస్థానంలో కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో ఎందరో భిక్షువులు, పండితులు, రాచకుటుంబీకులు, పౌరులు బుద్ధుని ధర్మ ప్రసంగం వినడానికి వచ్చారు. అప్పుడు ఒక జాలరి బంగారు రంగుతో తళతళ మెరుస్తూ కాంతులీనుతున్న ఒక చేపను తీసుకు వచ్చాడు. మహారాజా! ఇది అరుదుగా దొరికే బంగారు తీగ చేప. దీని గురించి వినడమే కాని, ఎప్పుడూ చూడలేదు.ఇన్నాళ్లకి మాకు చిక్కింది. దీన్ని మీకు కానుకగా సమర్పించడానికి తెచ్చారని అన్నాడు జాలరి. రాజు చేపను చూసి ఆశ్చర్యపోయాడు. సభికులు చూడాలనే తలపుతో ఒక బంగారు పళ్ళెంలో పెట్టించి సభముందుంచాడు. సభికులు దాని అందాన్ని, దాని రంగుని, మెరుపుని, ఆకారాన్ని గురించి గొప్పగా చెప్పుకోసాగారు. ఇంతలో చేప పెద్దగా నోరు తెరిచింది. అంతే..! దాని నోట్లోంచి గుప్పున దుర్వాసన వచ్చింది. సభికులందరూ 'ఛీ ఛీ' అంటూ ముక్కులు మూసుకున్నారు. అప్పుడు బుద్ధుడు? 'పాండిత్యం, జ్ఞానం, ప్రతిభాపాటవాలు, నైపుణ్యం మనకి బాహ్య అందాన్ని కలిగిస్తాయి. అవన్నీ ఈ చేపకు ఉన్న శరీరం రంగులాంటివే. ఇక మన మంచి నడవడిక, కుశల ధర్మాన్ని ఆచరించడం, మన శీల సంపద మనలో దుర్గంధాన్ని దూరం చేస్తాయి. పాండిత్యం ఉన్నా శీలగుణం లేని వారి అంతరంగం, హృదయం ఈ చేపలాగే దుర్వాసన కొడుతుందని అంటూ తన ప్రబోధాన్ని ప్రారంభించాడు.

# ఏపీకి పొంచి ఉన్న ముప్పు

విజయవాడ, సెప్టెంబర్ 3, ఆంధ్రప్రదేశ్‌కు వాయుగండం ముప్పు తొలగిపోయిందని ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే ఇంతలో మరో ముప్పు ఏపీని వెంటాడుతోంది. రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నెల 5, 6 తేదీల్లో బంగాళాఖాతంలోని ఉత్తర అండమాన్ ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కోస్తాంధ్ర తీరాన్ని ఆనుకొని ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మళ్లీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. ఒకవేళ బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం మెల్లిగా బలపడి తుఫాన్‌గా మారి విశాఖపట్నం, ఒడిశా దిశగా ప్రయాణించి తీరం దాటే అవకాశం ఉన్నట్లు మరో అంచనా వేస్తున్నారు. బుధవారంలోపు ఈ అల్పపీడనంపై పూర్తిగా క్లారిటీ వస్తుందంటున్నారు.ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 6, 7 తేదీల్లో కోస్తాలోని పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు.. అక్కడక్కడ మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ నెల 7న ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయంటున్నారు. వాయుగుండం ప్రభావం నుంచి ఇంకా పూర్తిగా తేరుకోకముందే మరో అల్పపీడనం ఇప్పుడు అందరిని టెన్షన్ పెట్టిస్తోంది.అంతేకాదు రాజస్థాన్‌లోని జైసల్మేర్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా మచిలీపట్నం వరకు రుతుపవన ద్రోణి ఆవరించబోతున్నట్లు మరో అంచనా ఉంది. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మహారాష్ట్రలోని తూర్పు విదర్భ, తెలంగాణ పరిసరాల్లో కొనసాగుతోంది.

ఈ వాయుగుండం రాబోయే 12 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా బలహీనపడుతుందని తెలిపింది

# పీకల్లోతు కష్టాల్లో బెజవాడ..

**121 ఏళ్లలో ఎన్నడూ చూడని వరద**

విజయవాడ, సెప్టెంబర్ 3 ఆగస్టు 30 నుంచి నిన్నటి వరకూ తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్థమైంది. ఆకస్మిక వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వగా.. పీకల్లోతు నీటిలో ఉన్నవారందరినీ రెస్క్యూ బృందాలు బోట్లు, ట్రాక్టర్ల సహాయంతో పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. భారీ వర్షానికి విజయవాడ పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాలు తగ్గినా.. బుడమేరు కట్ట తెగడంతో సింగ్ నగర్, రాణిగారితోట, ఆ పరిసర ప్రాంతాలు వరదముంపుకు గురయ్యాయి. అక్కడి నివాసితులంతా ఇళ్లను వదిలేసి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు.మరోవైపు.. ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తడంతో అధికారులు 70 గేట్లను ఎత్తి వరద నీటిని సముద్రంలోకి వదిలారు. విజయవాడను కృష్ణమ్మ పరవళ్ల నుంచి కాపాడేందుకు కట్టిన రిటైనింగ్ వాల్ కూడా వరద తాకిడికి ప్రమాదంలో ఉన్నట్లు తెలుస్తోంది. కృష్ణలంక ప్రాంతం ఇప్పటికే నీటిలో నానుతోంది. రిటైనింగ్ వాల్ కట్టను తెంచుకుని కృష్ణమ్మ దారితప్పితే కృష్ణలంక కూడా వరదనీటిలో పూర్తిగా మునిగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. స్థానికులు ఇసుక కట్టలతో వరద తాకిడికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదికి వస్తున్న వరదను గడిచిన 121 ఏళ్లలో ఎప్పుడూ చూడలేదంటున్నారు

అధికారులు. 1903 అక్టోబర్ లో 10 లక్షల 60వేల 830 క్యూసెక్కుల వరద రాగా.. ఆ తర్వాత 106 సంవత్సరాలకు 2009 అక్టోబర్ లో 10 లక్షల 94 వేల 422 క్యూసెక్కుల వరద నదికి పోటెత్తింది. ఈసారి వచ్చిన వరద ఆ రికార్డును దాటేసింది. ఏకంగా 11 లక్షల క్యూసెక్కులకు పైగా వరదనీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. 11.36 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి 500 క్యూసెక్కుల నీటిని పంట కాల్వల్లోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నది నీటిమట్టం 24.2 అడుగుల వద్ద ఉండగా.. అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీచేశారు.కృష్ణమ్మ ఉగ్ర రూపాన్ని చూసిన ప్రజలు.. అమ్మా !శాంతించమ్మా.. అంటూ పూజలు చేస్తున్నారు. కృష్ణమ్మ ఉరకలు చూసి భయాందోళనకు గురవుతున్నారు. వరద మరింత పెరిగితే మరిన్ని లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాలు వరద ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.బ్యారేజీ గేట్లన్నీ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండగా.. పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మను చూసేందుకు విజయవాడ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఘాట్ కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. లేక్ వ్యూ పాయింట్ పార్క్ లోకి వరద నీరు ఎదురు వస్తుండటంతో పార్క్ ను క్లోజ్ చేశారు. సందర్శకులెవరూ రావొద్దని పోలీసులు వారిస్తున్నా.. జనం వినకుండా నది వద్దకు చేరుకుంటుండటంతో వారిని కంట్రోల్ చేయడం పెద్ద టాస్క్ గా మారింది. ప్రకాశం బ్యారేజీ వద్ద పిల్లర్ నంబర్ 69కి బోట్లు కొట్టుకు రావడంతో.. పిల్లర్ పాక్షికంగా డ్యామేజ్ అయినట్లు వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.సికింద్రాబాద్ నుంచి విజయవాడకు వచ్చే ట్రైన్ మార్గం మధ్యలో మహబూబాబాద్ వద్ద ట్రాక్ కొట్టుకుపోవడంతో.. ఆ మార్గంలో వచ్చే రైళ్లను గుంటూరు మీదుగా దారి మళ్లించిన విషయం విధితమే. అవన్నీ కృష్ణానది రైల్వే బ్రిడ్జిని దాటి విజయవాడ స్టేషన్ మీదుగా గమ్యస్థానానికి చేరుకావాల్సినవి. ఈ క్రమంలో బ్రిడ్జి మీది నుంచి వెళ్లే రైళ్లలో ఉండే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.

# జగన్ విదేశీ పర్యటన..



విజయవాడ, సెప్టెంబర్ 3 జగన్ విదేశీ పర్యటన నుంచి వచ్చేసరికి వైసిపి ఖాళీ అవుతుందా? ఆ పార్టీని వీడేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారా?తెర వెనుక ఏదో జరుగుతోందా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. టిడిపి అనుకూల మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. జగన్ కుటుంబ సమేతంగా లండన్ వెళ్ళనున్నారు.దాదాపు 20 రోజులు పాటు అక్కడే ఉంటారు. కూతురి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారు. విదేశాలకు వెళ్లేందుకు ఇప్పటికే సిబిఐ అనుమతి తీసుకున్నారు జగన్. ఈరోజు తండ్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కావడంతో ఇడుపాలపాయలో నివాళులు అర్పించారు. ప్రత్యేక విమానంలో లండన్ వెళ్ళనున్నారు. గత మూడు రోజులుగా పులివెందుల నియోజకవర్గంలోనే జగన్ గడిపారు. తిరిగి ఈనెల 25న రాష్ట్రానికి రానున్నారు. అయితే ఆయన వచ్చే సమయానికి వైసీపీని అడ్డగోలుగా చీల్చుతారని ప్రచారం జరుగుతోంది. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీల అధినేతలు, ముఖ్యమంత్రులు విదేశాలకు వెళ్లే సమయంలో ఆ పార్టీని అడ్డగోలుగా చీల్చడం చూశాం. అధికారాన్ని హస్తగతం చేసుకోవడం చూశాం. అయితే ఇప్పుడు వైసీపీ బలాన్ని, బలగాన్ని తీసుకునే ప్రయత్నం చేస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే అది ఎంతవరకు సాధ్యమా అన్నది తెలియాల్సి ఉంది.ఇప్పటికే వైసీపీ నుంచి జంపింగ్ లు ప్రారంభమయ్యాయి. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. మరో ఎంపీ చేరెందుకు సిద్ధంగా ఉన్నారు. మరొకరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మరో ఏడుగురు మాత్రం తాము జగన్ వెంటే ఉంటామని తేల్చి చెబుతున్నారు. వారిలో ఒకరిద్దరు తప్ప అంత వైసీపీకి వీర విధేయులు కావడం గమనార్హం. అయితే పరిస్థితులకు తగ్గట్టు చాలామంది నేతలు మారుతారు. వైసీపీ రాజ్యసభ సభ్యుల్లో చాలామందికి వ్యాపారాలు, వ్యాపార సంస్థలు ఉండడంతో.. వారు వైసీపీలో ఫిక్స్ గా ఉంటారా? లేదా? అన్నది అనుమానమే.మరోవైపు శాసనమండలిలో సైతం సభ్యులు కూటమి వైపు చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నికల్లో 164 అసెంబ్లీ సీట్లలో కూటమి గెలిచింది. కానీ శాసనమండలి విషయానికి వచ్చేసరికి కూటమి బలం అంతంత మాత్రమే.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకు ప్రత్యేకంగా డొక్కా సీతమ్మ బడి భోజనం మెనూ రూపకల్పన

**స్థానిక అలవాట్లు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యత, తగిన పరిమాణం,పోషక విలువలతో కూడిన మెనూను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం**

**మెనూ రూపకల్పనకు విద్యాశాఖాధికారులు,హెడ్ మాస్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, సెప్టెంబర్ 03:- రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ బడి భోజనానికి సంబంధించి జిల్లాలో స్థానిక అలవాట్లు, సంప్రదాయాలకు అనుగుణంగా నాణ్యత, తగిన పరిమాణం,పోషక విలువలతో కూడిన మెనూను ప్రత్యేకంగా రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూ రూపకల్పనపై డిప్యూటీ డీఈవో లు, మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్లు, హెడ్ మాస్టర్ లు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సెక్రటరీ లతో జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద పాఠశాలల విద్యార్థులకు నాణ్యత, సరైన పరిమాణం, పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందివ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఎదిగే వయసులో విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందిస్తే, పిల్లలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుగా ఉంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు స్థానిక అలవాట్లు, సంప్రదాయాలు తదితర అన్ని అంశాలు పరిగణన లోకి తీసుకుని జిల్లాకు ప్రత్యేకంగా మెనూ రూపొందించడం కోసం ఈ వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.. ఈ సందర్భంగా మెనూలో ఏమేమి మార్పులు చేయాలి అన్న అంశంపై విద్యాశాఖ అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల సలహాలు, అభిప్రాయాలను తీసుకున్నామని తెలిపారు.స్థానిక సంప్రదాయాలు, అలవాట్ల ప్రకారం వారంలో వరుసగా ఐదు రోజులు గుడ్లు కాకుండా, వీటికి ప్రత్యామ్నాయంగా రెండు,మూడు రోజులు పాలు,పండ్లు అందిస్తే బాగుంటుందన్న సూచనలు చేశారని కలెక్టర్ తెలిపారు..అలాగే దొండకాయలు జిల్లాలో లభ్యం కాని కారణంగా వాటి స్థానంలో వంకాయ, టమోటా వంటి స్థానికంగా దొరికే కూరగాయలను వాడాలని, రాగి జావ స్థానంలో రాగి బిస్కట్లు, సాంబార్ బాత్ బదులుగా రైస్ మరియు సాంబారు, నాణ్యత కూడిన చిక్కీలు అందివ్వడం, వారంలో ఒకరోజు నాన్ వెజ్ స్నాక్స్, శనివారం స్వీట్ పొంగల్ కి బదులుగా సేమియా లేదా శనగపప్పు పాయసం అందివ్వాలని వర్క్ షాప్ లో సూచనలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ఈ సలహాలు, సూచనల ఆధారంగా పోషకాహార విలువలు ఏ మాత్రం తగ్గకుండా ప్రోటీన్ తో తో కూడిన సమతుల ఆహారం ఉండేలా డే వైజ్ మెనూ చార్ట్ ను రూపొందించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఈ మెనూ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. వంట మనుషులు మధ్యాహ్న బడి భోజనాన్ని రుచికరంగా తయారుచేసే విధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. అలాగే శుభ్రత పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ మరింత మెరుగుపడాలని కలెక్టర్ ఆదేశించారు. వర్క్ షాప్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డీఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహార పదార్థాలు విద్యార్థులకు ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, శ్రీ ప్రస్థానం ప్రతినిధి 03:-డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం ద్వారా పాఠశాల విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వడ్డించే ఆహార పదార్థాలు మొక్కుబడి రీతిలో గాకుండా నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వంట ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి



భోజన పథక అమలులో సాంఘిక సంక్షేమ శాఖాధికారి చింతామణి, డీఈఓ సుధాకర్ రెడ్డి, పీడియాట్రిషన్, న్యూట్రిషన్ డాక్టర్లు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సెక్రటరీలు, వంట ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు. రోజు వారి మెనూ, మన జిల్లాలోని ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అందరి అభిప్రాయాలను తీసుకొని వాటిలోని మార్పులు చేర్పులపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.సంక్షేమ హాస్టల్లో పిల్లలకు వడ్డించే అన్నం మొక్కుబడి రీతిలో మెత్తగా, గట్టిగా వండకుండా సరైన పరిమాణంలో అన్నం వండితే పిల్లలకు కడుపు నొప్పి సమస్య రాదని కలెక్టర్ తెలిపారు. కోడిగుడ్డు, రాగి జావా లేదా ముద్ద, స్వీట్ పొంగల్ తదితర పోషక పదార్థాలు పిల్లలు ఏ విధంగా ఇష్టపడతారో ఆ రీతిలో వంట చేసేందుకు సిద్ధమై పిల్లలకు ఇచ్చేందుకు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోషక విలువలు ఉన్న ఆకుకూరలు, కూరగాయలతో పప్పు, కర్రీ, సాంబారు తదితర ఆహార పదార్థాలు తయారుచేసి వేడివేడిగా ఇచ్చే పరిస్థితికి రావాలన్నారు. ప్రభుత్వ .మెను ప్రకారం ఏ రోజు ఏ ఆహార పదార్థాలు వండాలి.... కూరగాయలు, చెట్నీ కాంబినేషన్ తో సహా వంట చేసే విధానంపై కూడా నిర్వాహకులకు అవగాహన కల్పించారు.డొక్కా సీతమ్మ గారి గొప్పతనం వివరిస్తూ... శుభ్రమైన భోజనం ఏర్పాటు, వంటశాల పరిశుభ్రత, భోజనశాల పరిశుభ్రత మరియు బియ్యం మొదలగు వంట సామాన్లు భద్రపరిచే స్థలం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.రుచికరమైన భోజనము, పరిశుభ్రత, మంచి అలవాట్లే విద్యార్థులందరూ మధ్యాహ్నం బడి భోజనం తినేలా చేస్తాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాల సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు చొరవ తీసుకొని, చేతిని శుభ్రపరచే పద్ధతులు మరియు మరుగుదొడ్లను ఉపయోగించే విధానాలను నేర్పించాలని అలాగే విద్యార్థులకు న్యూట్రిషన్ గార్డెన్ పెంపొందించడంలో వారి సహాయ సహకారాలు అందిస్తూ, విద్యార్థులు ఐక్యతను చాటించాలని పేర్కొన్నారు. తాను ప్రతి రోజు ఒక పాఠశాలను సందర్శించి ఎం.డి.ఎం ను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.

# కుట్రపూరితంగానే డాక్టర్ గోవింద నాయక్ పై ఆరోపణలు..



**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ ధ్వజం .**

నంద్యాల శ్రీ ప్రస్థానం ప్రతినిధి సెప్టెంబర్ 3నీతి నిజాయితీ గల వ్యక్తిపై టార్గెట్ చేసిన కొందరు ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలనిఎస్సీ ఎస్టీలు సమిష్టిగా ఉంటేనే లక్ష్యాన్ని చేరుకుంటాం.డాక్టర్ గోవింద్ నాయక్కి అన్యాయం జరిగితే సహించేది లేదని గిరిజన ప్రజాస వాక్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకుట్రపూరితంగానే నిజాయితీగల అధికారి డాక్టర్ గోవింద నాయక్ పై ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపడ్డారు. ఈ మేరకుమంగళవారం నంద్యాల జిల్లాలోని ప్రముఖ హోటల్ సూరజ్ గ్రాండ్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.నంద్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గోవింద నాయక్ పై కుల వివక్షతతో అదే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులె దాడి చేసి ఆయన ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడం దారుణమైన చర్య అన్నారు. గిరిజన సంఘాలుగా ముక్కుమూడిగా ఏర్పడి దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.ఉన్నత అధికారుల పైన కింది స్థాయి ఉద్యోగులే ఇలా ప్రవర్తిస్తే కలెక్టర్లకు , ఎస్పీలకు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రినీ కూడా లెక్కచేయరని సమావేశంలో ధ్వజమెత్తారు. ఒక గిరిజనుడు ఉన్నత అధికారిగా ఉండడం తప్పు, ఎప్పుడు వాళ్ళ కిందే పని చేయాలా, ఒక అధికారికి అవమానించేలా ఎందుకు నిరసనలు దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. నీతి నిజాయితీతో పని చేస్తే ఇలా దాడితో స్వాగతం పలుకుతారా. దళిత గిరిజనులు ఉన్నత స్థానంలోకి ఉండడం అగ్రవర్ణాలకు ఇష్టం లేకనే ఇలా ప్రవర్తిస్తున్నారని వాపోయారు.అధికారిపై దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సంఘాల నేతలు విన్నవించాయి..నీతి నిజాయితీతో పని చేస్తున్న నంద్యాల డిఏ హెచ్ఓ పై నిరాధర ఆరోపణలు చేయడం, అగ్రవర్ణ ఉద్యోగులు దాడికి పాల్పడడం సహించరాని విషయం. ఎవరైతే కర్నూలు నంద్యాల జిల్లాల నుండి వచ్చి నిరసనలు తెలిపారు వారిని సుమోటోగా తీసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ కర్నూలు నుండి రావాల్సిన అవసరం ఏముంది. గిరిజన అధికారిపై కక్షపూరితంగానే వచ్చినట్లు తెలుస్తోందని అన్నారు. ఉద్యోగాలు వదిలేసి, సక్రమంగా డ్యూటీలు చేయకుండా ఒక అధికారిపై కించపరిచే విధంగా వ్యవహరించి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కింది స్థాయి ఉద్యోగులను కచ్చితంగా శిక్షించాలి. మరో అధికారిపై ఇలా ప్రవర్తించకుండా డాక్టర్ గోవింద నాయక్ పై కుల వివక్షను ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాల నాయకులతో, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారితో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కులవివక్షతకు గురైన డాక్టర్ గోవింద నాయక్కి న్యాయం చేయాలని వక్తులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకన్న, ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు రామచంద్రుడు, స్టూడెంట్ యూనియన్ డెమొక్రటిక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్ యూనియన్ ఓబులేసు సిపిఐ ఎంఎల్ గాలి రవిరాజ్, మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు లింగస్వామి, వాలి నాయక్, కటారి కృష్ణ నాయక్, 21 వ వార్డు ఇన్చార్జి అంజి, ధర్మానాయక్, మరియు ఇతర సంఘాల నేతలు పాల్గొన్నారు

## రుద్రవరంలో ప్రారంభమైన తిరుమల తిరుపతి దేవస్థాన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు.

**గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ధర్మ ప్రచార పరిషత్ అర్చకులు**





.నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రారంభమైన టీటీడీ ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు. మొదటిరోజు గోడపత్రికలను ఆవిష్కరించి ప్రవచనకర్త శ్రీనివాస రామానుజ దాస్ ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. అనంతరం శ్రీ మద్భగవద్గీత ప్రవచనాల గురించి ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నిత్య తృప్త దాస్, ఆర్యవైశ్య సంఘం పెద్దలు పెరుమాళ్ల నరసింహయ్య, బింగుమళ్ల సురేష్, తల్లం వెంకటేశ్వర్లు, నల్లగట్ల వెంకట నరసయ్య, నల్లగట్ల వెంకటేశ్వర్లు, హరే కృష్ణ హరే రామ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూలిన మట్టి మిద్దె - తప్పిన పెను ప్రమాదం...



శ్రీ ప్రస్థాన: గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో మట్టి మిద్దె కూలి పడడంతో తప్పిన ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ఆదివారము బాధితుడు గ్రహించి ప్రక్కన ఉన్న తమ్ముని ఇంట్లో నిద్రించడం వలన పెను ప్రమాదం తప్పింది,అని బాధితుడు , మిద్దె ఇస్సాకు తెలిపారు, వారం రోజుల నుండి కురుస్తున్న తుఫాన్ వర్షాల వలన మట్టి మిద్దె ఆదివారము కూలిపోయిందని, ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుడు... ప్రభుత్వ అధికారులు స్పందిస్తారా లేదా వేచి చూడాలి.

## పిల్లలు మెచ్చి ఇష్టంగా తినేలా

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రుచికరంగా ఉండేలా**

**ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెనూ పాటిస్తూ పౌష్టికాహారం నాణ్యతగా శుచిగా అందించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి,పిల్లలు మెచ్చి ఇష్టంగా తినేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రుచికరంగా, శుచిగా ఉండేలా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెనూ ఉండేలా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కలెక్టర్ గారు జిల్లాలోని పలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం తయారు చేసే వంట ఏజెన్సీలు, కుక్స్, అక్షయ పాత్ర, ఇస్కాన్, విద్యా శాఖ అధికారులు, ఎడ్యుకేషన్ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ లు కొంతమందితో కలిసి వర్క్ షాప్ నిర్వహించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలులో భాగంగా పిల్లలు మెచ్చి ఇష్ట పడి తినేలా వారికి ఎంతో రుచికరంగా బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందించాలని సూచించారు. స్థానికంగా సీజనల్ గా అందుబాటులో ఉండే కూరగాయలతో, ఆకు కూరలతో పిల్లలు ఇష్టపడి తినేటువంటి ప్రభుత్వ నిర్దేశిత మెనూ మేరకు వంటకాలు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం నుండి పోషకాలు ఉన్న ఫోర్టిఫైడ్ రైస్ అందజేస్తున్నారు అని తెలిపారు. అక్షయ పాత్ర, ఇస్కాన్, పలువురు ఏజెన్సీలు, అధికారులు వర్క్ షాప్ లో పలు సూచనలు చేయగా వాటిని నోట్ చేసుకుని ప్రభుత్వానికి పరిశీలన కొరకు నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.వి.శేఖర్, ఉప విద్యా శాఖ అధికారులు, అక్షయ పాత్ర ప్రతినిధులు, ఇస్కాన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి ఐ ని కలిసిన పరవాడ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు....



ఏలూరు - శ్రీ ప్రస్థానం :- పరవాడ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. మల్లికార్జునరావును పరవాడ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని ప్రధాన రహదారుల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని సీఐ ను కోరారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి గోపి,అసోసియేషన్ సభ్యులు రెడ్డి శ్రీను, రెడ్డి రాజశేఖర్, పైల రామారావు, పైల శ్రీను, నేతలసోమేశ్, పైల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో బంగారు సాధించిన సేక్ ఫర్వాతులను అభినందించిన ఎస్పీ



నంద్యాల సెప్టెంబర్ 3 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించిన షేక్ ఫర్వాతుల్లా ను అభినందించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపిఎస్ ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1వ తేదీలలో తిరుపతిలోని సంస్కృత సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో భాగంగా నంద్యాల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి షేక్ ఫర్వాతుల్లా బంగారు పతకం సాధించడం జరిగింది. బంగారు పతకం సాధించడంతోపాటు వచ్చే నెల 17నుండి 20వ తేదీ వరకు పాండిచ్చేరిలో జరగబోవు జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలలో పథకాలు సాధించి రాష్టానికి మరియు జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. బంగారు పథకం సాధించిన క్రీడాకారుడిని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఐపిఎస్ మరియు త్రీ టౌన్ సీఐ శ్రీ సూర్య మౌళి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జాబ్ మేళా

నంద్యాల సెప్టెంబర్ 3ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు కంపెనీలో పనిచేయుటకు యువతి యువకులకు జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 8 కంపెనీలు పాల్గొన్నాయని ఇక్కడికి వచ్చిన యువతీ యువకులు అందరూ మీ యొక్క క్వాలిఫికేషన్ పట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ ఉద్యోగం ఎలా సద్వినియోగం చేసుకొని షాప్ నెలలో ఉద్యోగం సంపాదించాలని అన్నారు 586 మంది యువతీ యువకులు పాల్గొనగా 196 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి జిల్లా ఉపాధి కల్పన అధికారి సోమశివారెడ్డి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శైలజరాని రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు శ్రీ ప్రస్థానం ప్రతినిధి




EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757